www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
24 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 228

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## కొండా వర్గానికి భట్టి షాక్

- అపాయింట్‌మెంట్‌కు నో చెప్పిన డిప్యూటీ సీఎం
- కొండా కుటుంబానికి వరుస షాకులు
- 20 మందికి పైగా ఎమ్మెల్యేల ఫిర్యాదులు
- కొండా మాజీ ఓఎస్డీ డ్రైవర్ అరెస్ట్
- పోలీసు దర్యాప్తులో వేగం
- హైకమాండ్ నిర్ణయంపై ఉత్కంఠ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ కుటుంబానికి సంబంధించిన వివాదం రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. కుమార్తె చేసిన వ్యాఖ్యల వెనుక మంత్రి సురేఖ పాత్ర ఉందనే అభిప్రాయం హైకమాండ్‌లో బలపడినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. దీంతో కొండా కుటుంబం పార్టీలో క్రమంగా ఒంటరిగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తమకు కాంగ్రెస్‌లో బలమైన మద్దతు ఉందనే సంకేతాన్ని బయటకు పంపేందుకు కొండా మురళి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలవాలని ఆయన భావించారు. భట్టి మద్దతు తమకు ఉందనే భావన కలిగితే అధిష్ఠానం ముందు రాజకీయ బలం పెరుగుతుందని

మిగతా 2లో..

## వచ్చాక అన్నీ మాట్లాడ్తా..!

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన రేవంత్‌రెడ్డి
- కేంద్ర నిర్ణయం రాజకీయ కారణాలతోనే: సీఎం
- లండన్ పర్యటన విజయవంతమైందన్న రేవంత్
- సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లో చర్చ
- హైదరాబాద్ చేరుకున్నాక సీఎం స్పందనపై ఉత్కంఠ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లండన్ పర్యటన ముగించుకున్న రేవంత్‌రెడ్డి బోస్టన్ వెళ్లాల్సి ఉండగా విదేశీ వ్యవహారాల శాఖ నుంచి అనుమతి లభించలేదు. దీంతో అమెరికా పర్యటనను రద్దు చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. మరికొద్ది గంటల్లో ఆయన నగరానికి చేరుకోనున్నారు. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర నిర్ణయం రాజకీయ కారణాలతో జరిగిందని ఆరోపించారు. తన పర్యటనకు మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. లండన్‌లో షెడ్యూల్ ప్రకారం సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని వెల్లడించారు. మూడు రోజులుగా పార్టీ నేతలు, ప్రజల నుంచి లభించిన మద్దతుకు ధన్యవాదాలు చెప్పారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత మిగిలిన అంశాలపై పూర్తి వివరాలతో మాట్లాడతానని స్పష్టం చేశారు. దీంతో ఆయన ప్రకటనపై అందరి దృష్టి నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ఏ స్థాయిలో స్పందిస్తారన్నది

మిగతా 2లో..

## పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు

- సమస్యలు ఉంటే పార్టీలోనే పరిష్కరించుకోవాలని సూచన
- కొండా సురేఖపై ఏఐసీసీ కమిటీ పరిశీలన
- బహిరంగ విమర్శలకు దూరంగా ఉండాలని నేతలకు హెచ్చరిక
- సురేఖపై కుట్ర అవసరం లేదన్న మంత్రి వాకిటి శ్రీహరి
- వ్యక్తుల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్‌లో విభేదాలు చర్చనీయాంశంగా మారాయి. పార్టీ నియమాలు ఉల్లంఘించే నేతలపై కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే బహిరంగ వేదికలపై విమర్శలు చేయకుండా పార్టీలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. నేతల ఫిర్యాదులు వినేందుకు పార్టీకి వివిధ కమిటీలు ఉన్నాయని తెలిపారు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి సమస్యలు వివరించవచ్చని చెప్పారు. పార్టీ లైన్ దాటి మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉందని, అభిప్రాయాలు చెప్పేందుకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ స్వేచ్ఛను పార్టీకి నష్టం కలిగించే

మిగతా 3లో..

## కాంగ్రెస్‌పై బీజేపీ సమరం!



- తెలంగాణ విద్యా వ్యవస్థపై బీజేపీ తీవ్ర విమర్శలు
- రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల ఆరోపణ
- దాదాపు 40 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం
- ఆగస్టు 24, 25 తేదీల్లో బీజేపీ నిరాహార దీక్ష
- నాంపల్లి బీజేపీ కార్యాలయంలో దీక్ష

03

## వేటు పడితే కొండా పయనం ఎటు ?



### సురేఖ మంత్రి పదవిపై ఉత్కంఠ

- సుస్మిత వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో కలకలం
- కొండా దంపతుల తదుపరి అడుగుపై చర్చ
- పరకాల, గీసుకొండపై ప్రత్యేక ఫోకస్
- బీజేపీ చేరిక పై ఊహాగానాలు
- వరంగల్‌లో మారనున్న రాజకీయ సమీకరణాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కొండా దంపతులకు వరంగల్‌లో ఉన్న వ్యక్తిగత పరిచయాలు, అనుచర బలం ఎంతవరకు కలిసి వస్తాయన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా పరకాల, ఆత్మకూరు, గీసుకొండ ప్రాంతాల్లో వారి ప్రభావంపై స్థానిక రాజకీయ వర్గాలు లెక్కలు వేసుకుంటున్నాయి. పదవి కంటే రాజకీయ పట్టు ఎంత ఉందన్న చర్చకు తాజా పరిణామాలు తెరతీశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయంపైనే అందరి చూపు ఉంది. రాజకీయ వర్గాల్లో చర్చ తీవ్రంగా సాగుతోంది. సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తే జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఎంతమంది ఆమెకు బహిరంగ మద్దతు ఇస్తారన్నది ఆసక్తికర ప్రశ్న. కొండా దంపతులకు సొంత అనుచర వర్గం ఉన్నా, అది పార్టీ స్థాయి బలంగా మారుతుందా అన్నది స్పష్టంగా లేదు. పరకాల కుటుంబ రాజకీయ ప్రయాణంలో ప్రత్యేక స్థానం కలిగిన ప్రాంతం. ఆత్మకూరు, గీసుకొండలోనూ కొండా వర్గానికి వ్యక్తిగత పరిచయాలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు దూరమయ్యే పరిస్థితి వస్తే ఈ ప్రాంతాల నుంచే తొలి కదలిక ఉండొచ్చని చర్చ సాగుతోంది. అయితే ఎంతమంది స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు వెంట నడుస్తారన్నది అసలు పరీక్ష. గత అనుభవాలను చూస్తే కొండా దంపతుల నిర్ణయాలు ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలను మార్చిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఇప్పుడు వారి తదుపరి అడుగు కోసం ప్రత్యర్థి పార్టీలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీలో చేరే అవకాశం ఉందన్న ప్రచారం వినిపిస్తున్నా, దానికి ఇప్పటి వరకు బలమైన అధికారిక సంకేతం కనిపించలేదు. ప్రస్తుతానికి అది రాజకీయ చర్చగానే ఉంది. కొండా సురేఖ రాజకీయ ప్రయాణంలో పార్టీ మార్పులు కొత్త విషయం కాదు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత 2009లో రోశయ్య

మిగతా 2లో..

కొండా సురేఖకు మంత్రి పదవి ఉంటుందా? పోతుందా? ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్. సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన తాజా వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. పార్టీ నుంచి సురేఖకు షోకాజ్ నోటీసు రావడంతో మంత్రి పదవిపై ఊహాగానాలు పెరిగాయి. పదవి పోతే కొండా దంపతుల తదుపరి అడుగు ఎలా ఉంటుంది? కాంగ్రెస్‌లోనే కొనసాగుతారా? బీజేపీ వైపు చూస్తారా? అన్న ప్రశ్నలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం ఇప్పుడు ప్రత్యేక ఆసక్తిని రేపుతోంది.



## ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష రేవంత్?

- ఆరోగ్యశ్రీ నిర్లక్ష్యంపై హరీశ్‌రావు ఫైర్
- 18 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవు
- సిద్దిపేటలో రూ.24 కోట్ల బకాయిలు?
- ప్రైవేటు ఆసుపత్రులకూ బిల్లులు పెండింగ్
- రూ.10 లక్షల కవరేజీపై ప్రశ్నలు
- రూ.1,400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్

02



## బ్లాక్‌మెయిలింగ్ బంద్ చేయాల్సిందే!

- అధికారులను బెదిరించి వసూళ్లకు పాల్పడితే చట్టం ముందు నిలబెట్టాలి
- వార్డెన్లు, సిబ్బందిని భయపెట్టే దందాలకు ఇక చెక్ పెట్టాలి:
- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్

04

## రైస్ మిల్స్‌లో ఏం జరగుతోంది?

- 28 మంది కమాండోలు రంగంలోకి
- రైస్ మిల్లర్లపై మెరుపు తనిఖీలు
- రూ.40 వేల కోట్ల ధాన్యం సేకరణ
- 154 లక్షల టన్నుల ధాన్యం
- డిఫాల్ట్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు
- అక్రమాలకు జీరో టాలరెన్స్




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో రైస్ మిల్లర్లపై ప్రభుత్వం కొత్త తరహా ఆపరేషన్‌కు సిద్ధమైంది. ప్రభుత్వ ధాన్యం మిల్లింగ్ చేసి, నిర్ణీత పరిమాణంలో బియ్యం తిరిగి అప్పగించాల్సిన బాధ్యత ఉన్న కొందరు మిల్లర్లు నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం రీసైక్లింగ్, మార్కెట్‌కు తరలింపు, గడువు దాటినా బియ్యం ఇవ్వకపోవడం వంటి వ్యవహారాలతో ప్రభుత్వానికి భారీ నష్టం వస్తోందని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ తన ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. పోలీస్ విభాగంలోని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ నుంచి ఎంపికైన 28 మంది శిక్షణ పొందిన సిబ్బందిని ప్రత్యేకంగా రంగంలోకి దింపుతోంది. మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు, రికార్డుల పరిశీలన, నిల్వల తనిఖీ, అక్రమాల గుర్తింపుపై ఈ బృందాలు దృష్టి పెట్టనున్నాయి. ప్రభుత్వ ధాన్యం విషయంలో ఇకపై చిన్న తప్పిదాన్ని కూడా తేలిగ్గా తీసుకోకూడదన్న స్పష్టమైన సంకేతం తాజా నిర్ణయంతో కనిపిస్తోంది. ప్రజాధనం కాపాడటమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం చర్యలు వేగం పుంజుకున్నాయి. మిల్లర్లపై నిఘా పెంచడంతో ప్రభుత్వ ధాన్యం లెక్కలు మరింత స్పష్టంగా మారనున్నాయి. రైతుల నుంచి ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే ధాన్యం మిల్లులకు చేరుతుంది. మిల్లింగ్ పూర్తయ్యాక నిర్ణీత ప్రమాణాల ప్రకారం బియ్యాన్ని ప్రభుత్వ నిల్వలకు అప్పగించాలి. ఈ ప్రక్రియలో మిల్లర్లు కీలక పాత్ర పోషిస్తారు. అయితే కొందరు మిల్లర్లు ప్రభుత్వానికి చేరాల్సిన ధాన్యాన్ని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారన్న ఫిర్యాదులు పెరిగాయి. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 202526లో ప్రభుత్వం దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు చేసి 154 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఇంత పెద్ద మొత్తంలో


మిగతా 3లో..

## పట్టభద్రుల బరిలో జనసేన

- జనసేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు
- పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభ్యర్థిత్వం ఖరారు
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలపై ఫోకస్
- మాజీ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌గా గడల సేవలు
- పట్టభద్రులు, యువత, నిరుద్యోగుల సమస్యలే ప్రధాన అజెండా
- జనసేనకు తెలంగాణలో బలం చాటేందుకు కీలక పోటీ

02





## లంచాల మత్తులో అధికారులు!

03

- అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట ఎక్కడ?.. గచ్చిబౌలి ఘటనతో బయటపడిన నిజం
- 355 అక్రమ నిర్మాణాల గుర్తింపు.. అధికారుల తనిఖీలపై అనుమానాలు
- బిల్డర్లతో పాటు అధికారులదీ బాధ్యత.. మొదటి దశలోనే చర్యలు అవసరం

# కొండా వర్గానికి భట్టి షాక్



**మొదటిపేజీ తరువాయి**

అంచనా వేసినట్లు సమాచారం. అయితే ఈ ప్రయత్నం అనుకున్న ఫలితం ఇవ్వలేదని తెలుస్తోంది. వివాదం ముదురుతున్న సమయంలో భేటీకి దూరంగా ఉండటం మంచిదనే నిర్ణయంతో భట్టి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ప్రచారం జరుగుతోంది. దీంతో కొండా శిబిరానికి ఇది గట్టి రాజకీయ దెబ్బగా మారింది. ఈ పరిణామం కొండా శిబిరంలో కలకలం రేపింది. కొండా మురళి భట్టి విక్రమార్కను కలవాలనుకోవడం వెనుక స్పష్టమైన రాజకీయ లెక్క ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో తమకు పెద్దల మద్దతు ఉందనే సంకేతాన్ని హైకమాండ్‌కు చేరవేయడమే ప్రధాన ఉద్దేశమని భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం కొండా కుటుంబంపై ఆరోపణలు, పార్టీ నేతల అసంతృప్తి, ఎమ్మెల్యేల ఫిర్యాదులు తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ భట్టి జాగ్రత్తగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఒక వర్గంతో భేటీ అయినా, మద్దతు ఇచ్చినట్లు కనిపించినా అది తన రాజకీయ స్థితిపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన భావించినట్లు సమాచారం. అందుకే అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా దూరంగా ఉండటం ద్వారా తటస్థ వైఖరిని కొనసాగించారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఇరవై మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొండా సురేఖపై చర్యలు కోరినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. కీలక నేతల నుంచి ఆశించిన రాజకీయ రక్షణ అందకపోవడంతో కొండా వర్గంలో ఆందోళన పెరిగినట్లు సమాచారం. తదుపరి అడుగు ఏమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో కొండా కుటుంబానికి సంబంధించిన సెటిల్మెంట్ వ్యవహారాలపై పోలీసుల దర్యాప్తు వేగం పెరగడం మరింత కలకలం రేపుతోంది. మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ డ్రైవర్‌ను పోలీసులు శనివారం ఉదయం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సమాచారం. పాత వివాదాలు, ఫోన్ సంభాషణలు, తాజా ఘటనలకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు అతడిని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అరెస్టు వెనుక పోలీసులు కీలక ఆధారాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారనే చర్చ సాగుతోంది. కేసు దర్యాప్తు ఏ దిశగా వెళ్తుందన్న అంశంపై ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అధికార యంత్రాంగం ఈ వ్యవహారాన్ని సాధారణ రాజకీయ వివాదంగా కాకుండా తీవ్రంగా పరిశీలిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అనుచరులు, సన్నిహితులపై దర్యాప్తు విస్తరిస్తే కొండా కుటుంబానికి మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పార్టీ పరంగా ఒత్తిడి పెరిగిన సమయంలో పోలీసు దర్యాప్తు కూడా వేగం పుంజుకోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. దీంతో కొండా వర్గం తదుపరి పరిణామాలను ఉత్కంఠగా గమనిస్తోంది. ఒకవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి పెరుగుతుండగా, మరోవైపు ప్రభుత్వంలోని కీలక నేతల నుంచి ఆశించిన రాజకీయ స్పందన రాకపోవడం కొండా కుటుంబానికి రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితిని సృష్టిస్తోంది. ఇరవై మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైకమాండ్‌ను కలిసి మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ డిమాండ్ వెనుక పార్టీ క్రమశిక్షణ, ప్రభుత్వ ప్రతిష్ఠ, నాయకత్వంపై ప్రభావం వంటి అంశాలు ఉన్నాయని నేతలు చెబుతున్నారు. ఇప్పటికే కుటుంబ వ్యవహారం పార్టీ అంతర్గత చర్చగా మారిన నేపథ్యంలో కొత్త ఆరోపణలు పరిస్థితిని మరింత వేడెక్కిస్తున్నాయి. కొండా వర్గం మాత్రం తమకు రాజకీయ మద్దతు ఉందనే నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కానీ కీలక నేతలతో భేటీలు జరగకపోవడం ఆ వ్యూహానికి ప్రతికూలంగా మారుతోంది. పోలీసు కేసులు, అరెస్టులు, ఎమ్మెల్యేల అసంతృప్తి కలసి ఒత్తిడిని పెంచుతున్నాయి. దీంతో కొండా కుటుంబం ఇకపై ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటుందన్నది కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. హైకమాండ్ స్పందన కోసం రాష్ట్ర నేతలు ఇప్పుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు మొత్తం వ్యవహారంలో కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే నిర్ణయంపైనే అందరి దృష్టి నిలిచింది. మంత్రి కొండా సురేఖపై వచ్చిన ఆరోపణలు, కుమార్తె వ్యాఖ్యల వివాదం, ఎమ్మెల్యేల అసంతృప్తి, పోలీసు దర్యాప్తు వంటి అంశాలను నాయకత్వం ఎలా పరిశీలిస్తుందన్నది కీలకంగా మారింది. కొండా కుటుంబానికి రాజకీయంగా మరింత అవకాశం ఇస్తారా, క్రమశిక్షణ చర్యలకు సిద్ధమవుతారా అన్న ప్రశ్నలు పార్టీ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. మరోవైపు భట్టి విక్రమార్క అపాయింట్‌మెంట్ నిరాకరణ తాజా పరిణామాల్లో ప్రత్యేక చర్చగా మారింది. దీనిని కొండా వర్గానికి స్పష్టమైన రాజకీయ సంకేతంగా కొందరు చూస్తున్నారు. అయితే అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడంతో ఇప్పటికీ ఊహాగానాలు కొనసాగుతున్నాయి. పోలీసులు దర్యాప్తును మరింత ముందుకు తీసుకెళ్తే ఈ వివాదానికి కొత్త అంశాలు చేరొచ్చు. కాంగ్రెస్‌లో ఇప్పటికే వర్గపోరు, నాయకత్వ సమీకరణాలు సున్నితంగా ఉన్న వేళ ఈ వ్యవహారం మరింత ప్రభావం చూపే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. చివరకు అధిష్టానం నిర్ణయం, పోలీసు దర్యాప్తు ఫలితాలే కొండా కుటుంబ భవిష్యత్ రాజకీయ స్థితిని నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

# వేటు పడితే 'కొండా' పయనం ఎటు ?



**మొదటిపేజీ తరువాయి**

కేబినెట్‌లో కొనసాగలేనంటూ ఆమె మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ సమయంలో తన వెంట పలువురు నేతలు వస్తారని ప్రచారం జరిగినా, చివరకు సురేఖ ఒక్కరే పదవి వదిలారు. కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్న తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాల్లో టీఆర్ఎస్‌లో చేరారు. వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆమెకు మంత్రి పదవి దక్కలేదు. భర్త మురళికి కేసీఆర్ ఎమ్మెల్సీ అవకాశం కల్పించారు. 2018లో కుమార్తె సుస్మితకు పరకాల టికెట్ కోరిన అంశంలో విభేదాలు రావడంతో కొండా దంపతులు టీఆర్ఎస్‌కు దూరమై కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చారు. 2023లో వరంగల్ తూర్పు నుంచి సురేఖ గెలిచి మంత్రి అయ్యారు. ఇప్పుడు మరోసారి రాజకీయ మలుపు వస్తుందా అన్న ఉత్కంఠ మొదలైంది. ఈసారి నిర్ణయం కుటుంబ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశముంది. ఈ పరిణామం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ అంశంపై ఆసక్తి పెరుగుతోంది. కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత సురేఖకు మంత్రి పదవి దక్కినా, పార్టీలో అంతర్గత విభేదాలు తరచూ వార్తల్లో నిలిచాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరితో విభేదాల చర్చలు సాగాయి. మేడారం అభివృద్ధి పనుల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో అభిప్రాయ భేదాలు కూడా రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిస్థితుల్లో కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు మరోసారి కొండా కుటుంబాన్ని వివరణ ఇవ్వాల్సిన స్థితిలోకి నెట్టాయి. గతంలో ఇలాంటి వ్యాఖ్యలపై అధిష్ఠానం అసంతృప్తి వ్యక్తం చేయగా, క్షమాపణలతో వివాదం సద్దుమణిగింది. తాజా ఘటనలో సురేఖ తన కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అయినా షోకాజ్ నోటీసు రావడంతో రాజకీయంగా ఒత్తిడి పెరిగింది. మంత్రి పదవి కోల్పోయే పరిస్థితి వస్తే సురేఖ ఎలా స్పందిస్తారన్నది కీలకంగా మారింది. రాజీకి వెళ్తారా, పోరాటం చేస్తారా, కొత్త వేదికను ఎంచుకుంటారా అన్నది త్వరలో స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వరంగల్ రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు. పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ ఉంది. ప్రస్తుతం బీజేపీ వైపు కొండా దంపతులు వెళ్లే అవకాశం ఉందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నా, అది ఇప్పటికీ ఊహాగానాల స్థాయిలోనే ఉంది. కాంగ్రెస్‌తో సంబంధాలు తెంచుకునేంత వరకు పరిస్థితి వెళ్లిందా అన్నది కూడా స్పష్టంగా తెలియదు. అధిష్ఠానం చివరకు సురేఖపై ఎలాంటి చర్య తీసుకుంటుందో ముందుగా చూడాల్సి ఉంది. మంత్రి పదవి కొనసాగితే వివాదాన్ని పార్టీ అంతర్గతంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. పదవి పోతే మాత్రం కొండా దంపతుల రాజకీయ బలం అసలు పరీక్షకు వస్తుంది. వారి వెంట ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు ఎంతమంది నిలుస్తారో కీలకం. పరకాల, ఆత్మకూరు, గీసుకొండలో అనుచర బలం ఎంతవరకు ఓట్లుగా మారుతుందన్నదీ చూడాలి. కొత్త పార్టీకి వెళితే అక్కడి కేడర్ స్పందన ఎలా ఉంటుందో కూడా ఆసక్తికరమే. అందుకే కొండా సురేఖ మంత్రి పదవి అంశం ఒక్క వ్యక్తి రాజకీయ భవిష్యత్తు వరకే పరిమితం కాలేదు. ఇది జిల్లా రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తోంది. ఇప్పుడు అందరి చూపు అధిష్ఠానం నిర్ణయంపైనే ఉంది.

# వచ్చాక అన్నీ మాట్లాడ్తా..!



**మొదటిపేజీ తరువాయి**

ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయంగా విశ్లేషిస్తున్నాయి. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు సంబంధించిన అనుమతుల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేసింది. రేవంత్‌రెడ్డి ఎక్స్ పోస్టులో రాజకీయ ఉద్దేశాలను ప్రస్తావించడంతో వివాదం మరింత ముదిరింది. అయితే కేంద్రం నుంచి అనుమతి ఎందుకు నిలిచిపోయిందనే అంశంపై స్పష్టమైన అధికారిక వివరణ కోసం రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. హైదరాబాద్ చేరుకున్న వెంటనే సీఎం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. ఆ సమయంలో పర్యటన రద్దు, కేంద్ర వైఖరి, లండన్ పర్యటన వివరాలపై ఆయన స్పష్టత ఇవ్వవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ముఖ్యమంత్రి తదుపరి అడుగులపై ఉత్కంఠ నెలకొంది. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చగా మారనుంది. ఇదే సమయంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో మరో వివాదానికి కారణమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ అంశం చర్చకు వచ్చింది. సుష్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ ఇప్పటికే స్పందించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమైనవని, వాటితో తనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ వ్యవహారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన వివాదం కొనసాగుతున్న సమయంలో సొంత పార్టీకి చెందిన కుటుంబం నుంచి వచ్చిన వ్యాఖ్యలు కొత్త ప్రశ్నలకు దారితీశాయి. పార్టీ అధిష్టానం ఈ అంశాన్ని ఎలా చూస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత సుష్మిత వ్యాఖ్యలపై స్పందిస్తారా లేదా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. ఆయన స్పందన ఎలా ఉంటుందన్న దానిపై కాంగ్రెస్ నేతల్లోనూ ఉత్కంఠ కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్పందన ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. పార్టీ వర్గాలు ఆయన వైఖరిపై ఆసక్తిగా ఉన్నాయి. ఒకవైపు కేంద్రంతో పర్యటన అనుమతి వివాదం, మరోవైపు సొంత పార్టీలో వ్యాఖ్యల దుమారం రేవంత్‌రెడ్డికి రాజకీయంగా సవాలుగా మారిన పరిస్థితి కనిపిస్తోంది. లండన్ పర్యటనలో పెట్టుబడులు, సమావేశాలు, తెలంగాణ అభివృద్ధి అంశాలపై చర్చలు సాగించిన ముఖ్యమంత్రి ఇప్పుడు హైదరాబాద్‌లో రాజకీయ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. అమెరికా పర్యటన రద్దు వల్ల ఏర్పడిన పరిస్థితిని ఆయన ఎలా వివరించనున్నారన్నది ఆసక్తికరంగా మారింది. కేంద్రం నిర్ణయాన్ని రాజకీయంగా ఎదుర్కొనే వ్యూహాన్ని ప్రకటిస్తారా, లేక పరిపాలనా అంశాలకే పరిమితం అవుతారా అన్నది చూడాలి. ఇదే సమయంలో సుష్మిత వ్యాఖ్యలపై మౌనం పాటిస్తారా, పార్టీ పరంగా ఏదైనా చర్యకు సంకేతం ఇస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలు, నాయకుల మధ్య విభేదాలు, అధిష్టానం పాత్ర వంటి అంశాలు కూడా తెరపైకి వస్తున్నాయి. దీంతో సీఎం రాకపై రాజకీయ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఆయన మాటలు రాబోయే పరిణామాలకు దిశానిర్దేశం చేసే ఆయన స్పందన రాబోయే రాజకీయ పరిణామాలకు కీలకంగా మారే అవకాశం ఉంది. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఇచ్చే ప్రకటనపై కాంగ్రెస్ శ్రేణులు, ప్రతిపక్ష పార్టీలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ వెనుక అసలు కారణాలు ఏమిటి, కేంద్రంతో ఈ అంశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తారు అన్నది స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు సుష్మిత వ్యాఖ్యల వ్యవహారంలో పార్టీ క్రమశిక్షణను ఎలా కాపాడతారన్న ప్రశ్నకు కూడా సమాధానం అవసరమవుతోంది. ముఖ్యమంత్రి ఈ రెండు అంశాలను విడివిడిగా ప్రస్తావిస్తారా, ఒకే రాజకీయ ప్రకటనలో తన వైఖరిని వెల్లడిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. లండన్ పర్యటన విజయవంతమైందని ఆయన చెప్పిన నేపథ్యంలో విదేశీ పర్యటన రద్దు ప్రభావాన్ని కూడా వివరించే అవకాశం ఉంది. కేంద్ర నిర్ణయంపై కాంగ్రెస్ అధిష్టానం మద్దతు, రాష్ట్ర నాయకత్వం స్పందన, ప్రతిపక్షాల విమర్శలకు సీఎం ఎలా సమాధానం ఇస్తారో చూడాలి. హైదరాబాద్‌లో అడుగుపెట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి చేసే వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీయవచ్చు. అందుకే ఆయన రాకతో ముఖ్యమంత్రి నిర్ణయం రాజకీయ దిశను ప్రభావితం చేస్తుందా అన్నది చూడాలి.

# ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష రేవంత్?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనపరుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెంచుతున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. ఈ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు లేక ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎలా జీవించాలని నిలదీశారు. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, నిత్య ఖర్చులు ఎలా భరించగలరని ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీకే జీతాలు ఇస్తామని చేసిన హామీ ఏమైందని అడిగారు. ఆదివారం ఆరోగ్యశ్రీ ఉద్యోగులు బీఆర్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, జీతాలు ఇప్పించాలని వినతిపత్రం అందించారు. పథకాన్ని నమ్ముకున్న పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పథకం నిలిచిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రులకు నమ్మకం కల్పించాలని, ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు 2023 నవంబర్ నుంచి ఆరోగ్యశ్రీ నిధులు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని హరీశ్‌రావు ఆరోపించారు. దాదాపు రూ.24 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందన్నారు. నిధులు రాకపోవడంతో ఆసుపత్రుల నిర్వహణ, రోగుల సంరక్షణ, మందుల కొనుగోలు, వైద్య పరికరాల సమీకరణపై ప్రభావం పడుతోందని చెప్పారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు కూడా నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని విమర్శించారు. బకాయిలు పెరిగితే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది వేతనాలు, మందుల కొనుగోళ్లు, పరికరాల నిర్వహణపై అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించారు. చివరకు ఈ భారం పేద రోగుల చికిత్సపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆసుపత్రులు సేవలు కొనసాగించాలంటే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వేగంగా చెల్లించాలని కోరారు. నిధుల విడుదలలో స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమీక్ష నిర్వహించి, ఏ ఆసుపత్రికి ఎంత బకాయి ఉందో వెల్లడించి, చెల్లింపుల తేదీలను ప్రకటించాలని కోరారు. ఆరోగ్యశ్రీ కవరేజీని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. అయితే ఆ హామీ ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ఒకవైపు కవరేజీ పెంచామని చెబుతూ, మరోవైపు ఆరోగ్యశ్రీ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. బకాయిలు పేరుకుపోతే ఆసుపత్రులు సేవలు కొనసాగించడం కష్టమవుతుందని చెప్పారు. అప్పుడు నష్టపోయేది చివరకు పేద రోగులేనని స్పష్టం చేశారు. అత్యవసర చికిత్స అవసరమైన కుటుంబాలు అప్పులు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. పేద ప్రజల ప్రాణాలతో ముడిపడిన పథకానికి నిధుల కొరత ఎందుకు వచ్చిందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి చికిత్స సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పథకంపై ఆధారపడే రోగులకు ఆసుపత్రుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రకటనలకే పరిమితం కాకుండా హామీలను అమలు చేయాలని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలపై పర్యవేక్షణ బలోపేతం చేసి, ఆసుపత్రుల్లో అవసరమైన వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల విషయంలో ఎలాంటి తేడా చూపకుండా ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీనియారిటీ, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో పెండింగ్ బిల్లులను పరిష్కరించాలని కోరారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించిన ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 18 నెలలుగా జీతాలు అందని సిబ్బందికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రులకు సమయానికి నిధులు అందితేనే వైద్య సేవలు సజావుగా కొనసాగుతాయని చెప్పారు. మందులు, పరికరాలు, సిబ్బంది వేతనాలకు నిధుల కొరత రాకుండా ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని సూచించారు. పథకం అమలుపై ప్రభుత్వం ప్రతి నెల సమీక్ష నిర్వహించి, బకాయిల పరిస్థితిని ప్రజలకు వెల్లడించాలని అన్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే చర్యలను నిలిపివేసి, పేదల ప్రాణాధారమైన పథకాన్ని కాపాడాలని హరీశ్‌రావు కోరారు. ప్రజలకు నమ్మకం కలిగించేలా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీపై హరీశ్‌రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీశాయి. పథకం ద్వారా పేద కుటుంబాలకు పెద్ద వ్యాధుల చికిత్స అందుతుండటంతో, నిధుల విడుదలలో జాప్యం ఉంటే దాని ప్రభావం నేరుగా రోగులపై పడుతుందని ఆయన చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. బకాయిలపై నిజమైన లెక్కలు బయటపెట్టి, ఎంత మొత్తం ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన కార్యాచరణ ప్రకటిస్తే అనుమానాలకు తెరపడుతుంది. ఉద్యోగుల జీతాలు, ఆసుపత్రుల బిల్లులు, రోగుల చికిత్స వంటి అంశాలు రాజకీయ విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా వేగంగా పరిష్కారం కావాల్సిన సమస్యలుగా మారాయి. పేదల వైద్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ పథకం సమర్థంగా పనిచేయడం అత్యంత అవసరం. అందుకోసం ప్రభుత్వం, ఆసుపత్రులు, సిబ్బంది మధ్య సమన్వయం పెంచి, నిధుల ప్రవాహాన్ని నిరంతరం కొనసాగించాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారదర్శక వ్యవస్థను రూపొందించాలి. అదే సమయంలో ఆరోపణలపై వాస్తవాలను ప్రభుత్వం వెల్లడించాలి. ఆరోగ్యశ్రీ బలపడితేనే భరోసా పెరుగుతుందని తెలిపారు.

# పట్టభద్రుల బరిలో జనసేన



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంపై జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తెలంగాణ మాజీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ఖరారు చేసింది. పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత సమస్యలను శాసనమండలిలో బలంగా ప్రస్తావించాలనే లక్ష్యంతో ఆయనకు అవకాశం కల్పించినట్లు పార్టీ వెల్లడించింది. తెలంగాణలో పార్టీ విస్తరణకు ఈ పోటీని ముఖ్యమైన వేదికగా జనసేన భావిస్తోంది. మూడు ఉమ్మడి జిల్లాల్లో విద్యావంతులు, యువతతో అనుసంధానం పెంచుకోవడం ద్వారా రాజకీయ బలం పెంచుకోవాలని పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. అభ్యర్థి ఎంపికతో స్థానిక రాజకీయ వర్గాల్లో కూడా ఆసక్తి మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీకి తెలంగాణలో కొత్త రాజకీయ చర్చకు అవకాశం ఏర్పడింది. పట్టభద్రుల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల బరిలో పార్టీ బలాన్ని చూపేందుకు ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు గతంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసిన కాలంలో ప్రజారోగ్య వ్యవస్థ, వైద్య సేవలు, పరిపాలనా అంశాలపై ఆయనకు విస్తృత అనుభవం లభించింది. ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసిన అనుభవం కారణంగా ఉద్యోగుల సమస్యలు, ప్రజా అవసరాలు, పరిపాలనా ప్రక్రియలపై ఆయనకు అవగాహన ఉంది. ప్రస్తుతం జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్‌గా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తెలంగాణ జనసేన అధ్యక్షుడు శంకర్ గౌడ్, జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి ఆయన పేరును పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందు ప్రతిపాదించినట్లు సమాచారం. గడల శ్రీనివాసరావు రాజకీయ చురుకుదనం, ప్రజలతో సంబంధాలు, పరిపాలనా అనుభవాన్ని పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం ఆయన అభ్యర్థిత్వానికి వెంటనే ఆమోదం తెలిపింది. ఇది ఆయనకు ఎన్నికల ప్రచారంలో ఉపయోగపడనుంది. ప్రజారోగ్య అనుభవం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల సమస్యలు ప్రధాన చర్చగా మారే అవకాశం ఉంది. ఉన్నత విద్య పూర్తిచేసిన యువతకు ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షల నిర్వహణ, ఉపాధి భద్రత, నైపుణ్యాభివృద్ధి, విద్యా వ్యవస్థలో మార్పులు కీలక అంశాలుగా ఉన్నాయి. ఈ సమస్యలపై శాసనమండలిలో సమర్థంగా మాట్లాడేందుకు ఉన్న అనుభవం ఉపయోగపడుతుందని గడల శ్రీనివాసరావు భావిస్తున్నారు.

# లంచాల మత్తులో అధికారులు!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు ప్రజల భద్రతకు పెను ముప్పుగా మారుతున్నాయి. అనుమతులు లేకుండా కట్టడాలు, నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు, కనీస సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు, నాలాల ఆక్రమణలు నగరంలో పెరుగుతున్నాయి. గచ్చిబౌలిలో కేవలం యాభై గజాల స్థలంలో ఏడంతస్తుల భవనం కూలిన ఘటన ఈ ప్రమాదాన్ని స్పష్టంగా చూపించింది. నిర్మాణం మొదలైన సమయంలోనే నిబంధనల ఉల్లంఘన కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. భవనం పూర్తయ్యాక కూల్చివేతలు చేపట్టడం వల్ల కొనుగోలుదారులు భారీగా నష్టపోతున్నారు. ముఖ్యంగా ఫ్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులు చివరికి అప్పులు, ఆందోళనలు, న్యాయపోరాటాలతో మిగిలిపోతున్నారు. ప్రాణనష్టం జరిగితే కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా సాగుతున్న వేళ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం మరింత పెరిగింది. అక్రమ నిర్మాణాన్ని మొదటి ఇటుక దగ్గరే ఆపాలి. చివరి దశలో చర్యలు తీసుకోవడం ప్రజా ప్రయోజనానికి పరిష్కారం కాదు. నగరంలో చట్టబద్ధంగా నిర్మాణం చేసే వారికీ ఇది రక్షణగా నిలుస్తుంది. అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారుల పాత్రపై కూడా తీవ్ర ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిర్మాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని తెలిసినా కొందరు సిబ్బంది పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. పశ్చిమ హైదరాబాద్‌లో శేరిలింగంపల్లి ప్రాంతం వేగంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ కేంద్రంగా మారింది. మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, చందానగర్ పరిసరాల్లో భారీ నిర్మాణాలు సాగుతున్నాయి. గత ప్రత్యేక తనిఖీల్లో ఐటీ హబ్ పరిధిలో 355 అక్రమ నిర్మాణాలను గుర్తించినట్లు సమాచారం. శేరిలింగంపల్లి సర్కిల్ పదకొండులో 161, చందానగర్ సర్కిల్ పన్నెండులో 137 నిర్మాణాలు ఉన్నట్లు వెల్లడైంది. అయ్యప్ప సొసైటీ, రాఘవేంద్ర



కాలనీ, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో గతంలో చర్యలు జరిగాయి. అయినా కూల్చివేతల తరువాత మళ్లీ కొత్త అక్రమ నిర్మాణాలు ఎలా మొదలవుతున్నాయనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే నియంత్రణ చర్యలు కేవలం తాత్కాలిక హడావిడిగా మిగిలిపోతాయి. అధికారులు నిర్మాణం ప్రతి దశను పర్యవేక్షించాలి. బాధ్యత తప్పించుకునే అవకాశం లేకుండా వ్యవస్థను కఠినంగా మార్చాలి. పారదర్శకత పెరిగితే ఆరోపణలకు కూడా చెక్ పడుతుంది. అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసి తరువాత కూల్చివేయడం వల్ల ఎవరికీ మేలు జరగదు. నిర్మాణం మొదలైన వెంటనే అనుమతి ఉందా, ప్లాన్ ప్రకారం పనులు సాగుతున్నాయా, సెట్‌బ్యాక్‌లు పాటిస్తున్నారా, సెల్లార్ నిబంధనలకు అనుగుణంగా ఉందా వంటి అంశాలను అధికారులు పరిశీలించాలి. పిల్లర్లు వేస్తున్నప్పుడు, అంతస్తులు పెంచుతున్నప్పుడు, నాలా ఆక్రమిస్తున్నప్పుడు తనిఖీలు జరిగితే సమస్యను ప్రారంభంలోనే ఆపవచ్చు. కానీ నిర్మాణం పూర్తయ్యాక చర్యలు తీసుకుంటే కోట్ల రూపాయల ఆస్తి నష్టమవుతుంది. కొనుగోలుదారులు పెట్టిన జీవితకాల పొదుపు ప్రమాదంలో పడుతుంది. నాణ్యత లోపాలు బయటపడితే ప్రాణహాని కూడా సంభవిస్తుంది. అందుకే బిల్డర్ తప్పిదంతో పాటు పర్యవేక్షణ వైఫల్యాన్ని కూడా పరిశీలించాలి. అనుమతి ఇచ్చిన అధికారి ఎవరు, ఫైల్ పరిశీలించిన వ్యక్తి ఎవరు, స్థలాన్ని తనిఖీ చేసిన సిబ్బంది ఎవరు, ఫిర్యాదు వచ్చిన తరువాత స్పందించని అధికారి ఎవరు అన్న వివరాలు ప్రజలకు అందాలి. తప్పు నిర్ధారణైతే సంబంధిత అధికారిపై చర్య తప్పనిసరి కావాలి. అప్పుడే భయంలేని పాలన కనిపిస్తుంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలంటే ముందస్తు పర్యవేక్షణే ప్రధాన ఆయుధంగా మారాలి. ప్రతి మున్సిపల్ సర్కిల్‌లో అనుమతులు, నిర్మాణ స్థితి, ఉల్లంఘనల వివరాలతో డిజిటల్ జాబితా రూపొందించాలి. ప్రతి ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌కు జీపీఎస్ ఆధారిత నమోదు, ఫొటోలు, వీడియోలు తప్పనిసరి చేయాలి. నిర్మాణ అనుమతి నుంచి పూర్తయ్యే వరకు దశలవారీ తనిఖీలను అమలు చేయాలి. ఫిర్యాదు వచ్చిన వెంటనే సంబంధిత స్థలాన్ని పరిశీలించి, తీసుకున్న చర్యను ఆన్‌లైన్‌లో ప్రజలకు చూపాలి. అధికారులపై అవినీతి ఆరోపణలు వస్తే స్వతంత్ర విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలి. అక్రమ నిర్మాణానికి సహకరించిన సిబ్బందిపై కూడా బాధ్యత నిర్ధారించాలి. కేవలం కూల్చివేతలతో సమస్య పరిష్కారం కాదు. అక్రమ నిర్మాణం మొదలుకాకుండా వ్యవస్థను బలోపేతం చేయాలి. రియల్ ఎస్టేట్ రంగానికి స్పష్టమైన నియమాలు, కఠినమైన అమలు అవసరం. నగర విస్తరణతో పాటు భద్రత కూడా పెరగాలి. ప్రజలు నమ్మి కొనే ప్రతి ఇంటికి చట్టబద్ధత, నాణ్యత, భద్రత హామీగా నిలవాలి. హైదరాబాద్ భవిష్యత్తు కేవలం ఎత్తైన భవనాలతో కాదు, సురక్షితమైన నిర్మాణాలతో నిర్ణయించబడుతుంది. అక్రమ కట్టడాలను చూసి తరువాత చర్యలు తీసుకోవడం కన్నా, మొదటి రోజే అడ్డుకోవడం సమర్థవంతమైన మార్గం. ఇందుకోసం అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించాలి. నిర్మాణ అనుమతుల వివరాలు ప్రజలకు సులభంగా కనిపించేలా చేయాలి. అనుమతి పొందిన ప్లాన్ కాపీ, నిర్మాణ పరిమాణం, అంతస్తుల సంఖ్య వంటి వివరాలను అందుబాటులో ఉంచితే కొనుగోలుదారులు ముందుగానే జాగ్రత్తపడగలరు. ఫిర్యాదులను దాచిపెట్టకుండా వాటి స్థితిని బహిరంగంగా చూపాలి. అధికారుల నిర్లక్ష్యానికి కూడా శిక్ష ఉండాలి. బిల్డర్ లాభం కోసం ప్రజల భద్రతను పణంగా పెట్టే పరిస్థితి రాకూడదు. ఇప్పటికే కూల్చివేసిన ప్రాంతాల్లో మళ్లీ నిర్మాణాలు రాకుండా ప్రత్యేక పర్యవేక్షణ అవసరం. అక్రమ నిర్మాణాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లకు తావులేకుండా చట్టం ఒకే విధంగా అమలు కావాలి. అప్పుడు మాత్రమే హైదరాబాద్ వేగవంతమైన అభివృద్ధితో పాటు భద్రతను కూడా సాధిస్తుంది. ప్రాణాలకు విలువ ఇచ్చే నగరంగా హైదరాబాద్ నిలవాలంటే నిబంధనలు కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో అమలవ్వాలి.

## భక్తులతో కిటకిటలాడిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయం

**విశాలభారతి, బాసర :** శ్రావణమాసం, ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రైళ్లు, బస్సులు, ప్రత్యేక వాహనాల్లో బాసరకు తరలివచ్చారు. భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున ఉన్న సర్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వెళ్లారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తరలిరాగా, ఆలయ అక్షరాభ్యాస మండపాలు చిన్నారులు, వారి కుటుంబ సభ్యులతో సందడిగా మారాయి. మరికొందరు భక్తులు కుంకుమార్చన, రుద్రాభిషేకం, చండీహోమం, సత్యనారాయణ వ్రతం వంటి ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



అమ్మవారి మహా మంగళహారతి దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు వాహనాలతో నిండిపోయాయి. ఆలయ సమీపంలోని దుకాణాలు కూడా భక్తులతో సందడిగా కనిపించాయి. చిన్నారులకు ఆటవస్తువులు, పూజా సామగ్రి, ప్రసాదాలు కొనుగోలు చేసేందుకు భక్తులు దుకాణాల వద్ద బారులు తీరారు. ఆదివారం ఒక్కరోజే వివిధ సేవలు, పూజలు, ప్రసాదాల విక్రయం ద్వారా ఆలయానికి రూ.11,79,350 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. రుద్రాభిషేకాలు 69, అష్టోత్తర కుంకుమార్చనలు 22, ప్రత్యేక అక్షరాభ్యాసాలు 603, సాధారణ అక్షరాభ్యాసాలు 440 నిర్వహించారు. సత్యనారాయణ వ్రతాలు, చండీహోమాలు, వేద ఆశీర్వచనాలతో పాటు అక్షరాభ్యాస మండప ప్రవేశాలు పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి. లడ్డూ మహాప్రసాదం, చిన్న లడ్డూలు, పులిహోర ప్రసాదాల విక్రయం ద్వారా కూడా ఆలయానికి గణనీయమైన ఆదాయం లభించింది. ఆదివారం 20 వేల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. చట్టం, బాసర : శ్రావణమాసం, ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రైళ్లు, బస్సులు, ప్రత్యేక వాహనాల్లో బాసరకు తరలివచ్చారు. భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున ఉన్న సర్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వెళ్లారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తరలిరాగా, ఆలయ అక్షరాభ్యాస మండపాలు చిన్నారులు, వారి కుటుంబ సభ్యులతో సందడిగా మారాయి. మరికొందరు భక్తులు కుంకుమార్చన, రుద్రాభిషేకం, చండీహోమం, సత్యనారాయణ వ్రతం వంటి ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు



**మొదటిపేజీ తరువాయి**

విధంగా ఉపయోగించరాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, భాజపాలా కాంగ్రెస్ నియంతృత్వ పార్టీ కాదని వ్యాఖ్యానించారు. అంతర్గత వ్యవహారాలను బయటకు తీసుకురావడం ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ ప్రతిష్ఠను కాపాడటం ప్రతి నేత బాధ్యతగా గుర్తుచేశారు. కొండా సురేఖ వ్యవహారం ఇదే నేపథ్యంలో కీలకంగా మారింది. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ అంశాన్ని పరిశీలించిన తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీ అనుమతి లేకుండా బహిరంగ వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాలకు హద్దులు ఉండాలని, అవి పార్టీ ప్రయోజనాలను దెబ్బతీయకూడదని చెప్పారు. నేతల మధ్య తలెత్తే విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కాంగ్రెస్‌లో ఉందన్నారు. ప్రతి అంశాన్ని మీడియా ముందుకు తీసుకురావడం వల్ల రాజకీయ ప్రత్యర్థులకు అవకాశం కలుగుతుందని హెచ్చరించారు. కొండా సురేఖపై చర్యల విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయమే నిర్ణయమని చెప్పారు. క్రమశిక్షణ ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో పార్టీ నేతలు తమ సమస్యలను కమిటీలు, అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బహిరంగ విమర్శలకు బదులుగా అంతర్గత చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పార్టీ ఐక్యతే ప్రస్తుత సమయంలో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి కొండా సురేఖ అంశంపై స్పందించారు. కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ముందుగా పార్టీ ప్రయోజనాలను కాపాడటం, తర్వాత వ్యక్తిగత అంశాలను చూడటం అవసరమని చెప్పారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు ప్రతిపక్షాలకు ఆయుధాలుగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. ఎవరైనా పార్టీ లైన్ దాటి మాట్లాడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదని చెప్పారు. ఆమెపై ఏ నిర్ణయం తీసుకోవాలన్నది పార్టీ పరిధిలోని అంశమని తెలిపారు. చిన్నారెడ్డికి కూడా నోటీసు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. క్రమశిక్షణకు సంబంధించి అందరికీ ఒకే విధానం వర్తిస్తుందని ఆయన సంకేతాలు ఇచ్చారు. వ్యక్తుల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిణామాలను ప్రతిపక్షాలు రాజకీయంగా ఉపయోగించుకునే పరిస్థితి రాకుండా నేతలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పార్టీ ప్రతిష్ఠను కూడా దెబ్బతీసే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ప్రత్యేకంగా కోరారు. పార్టీ నాయకత్వం ప్రతిష్ఠను కాపాడాలని సూచించింది. కాంగ్రెస్‌లో ఈ పరిణామాలు పార్టీ ప్రజాస్వామ్యం, క్రమశిక్షణపై చర్చకు దారి తీస్తున్నాయి. ఒకవైపు నేతలకు అభిప్రాయాలు వెల్లడించే స్వేచ్ఛ ఉందని నాయకత్వం చెబుతోంది. మరోవైపు బహిరంగ వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. దీంతో సురేఖ వ్యవహారంపై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది రాష్ట్రంలో. నిర్ణయం వెలువడిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయన్నది చూడాల్సి ఉంది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఈ అంశంపై ఎలాంటి స్పందన ఇస్తారన్నది కీలకంగా మారింది. పార్టీ అధిష్ఠానం తీసుకునే చర్య భవిష్యత్తులో ఇలాంటి బహిరంగ విమర్శలకు అడ్డుకట్ట వేస్తుందా అనే ప్రశ్న కూడా ఉంది. నేతల మధ్య విభేదాలు మరింత ముదరకుండా నాయకత్వం చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. పార్టీ ఐక్యతను కాపాడటంతో పాటు ప్రజల్లో విశ్వాసం నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు కీలకంగా మారింది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో చర్చకు దారితీయవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు రాజకీయ పరిశీలకులు. ఇక మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వం క్రమశిక్షణను అవలంబించబోతున్నదనే సంకేతాన్ని ఇస్తున్నాయి. పార్టీ వేదికలపై సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం ఉందని ఆయన చెప్పడం ద్వారా అంతర్గత ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం ఇచ్చారు. అదే సమయంలో మీడియా ముందు పరస్పర ఆరోపణలు చేయడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. కొండా సురేఖపై తుది నిర్ణయం ఏఐసీసీ కమిటీ పరిశీలన తర్వాతే వెలువడనుంది. అప్పటివరకు నేతలు సంయమనం పాటించాలని పార్టీ నాయకత్వం కోరుతోంది. వాకిటి శ్రీహరి వ్యాఖ్యలు కూడా ఇదే సందేశాన్ని బలపరిచాయి. పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత రాజకీయాలు ముందుకు రాకూడదనే అభిప్రాయం కనిపిస్తోంది. ఈ వ్యవహారం ముగింపు దశకు చేరే కొద్దీ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన కొత్త ప్రమాణాలు ఏర్పడే అవకాశం ఉంది. నిర్ణయం ఎలా ఉన్నా పార్టీ అంతర్గత విభేదాలు బయటకు రాకుండా నాయకత్వం చర్యలు తీసుకోవడం కీలకం. కాంగ్రెస్‌లో ఐక్యతను బలోపేతం చేయడమే ప్రధాన సవాలుగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్‌పై బీజేపీ సమరం!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. రాష్ట్ర విద్యా వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు ఆరోపించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య కొనసాగించేందుకు కీలకమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కావడం లేదని ఆయన పేర్కొన్నారు. సుమారు రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. ఈ బకాయిల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల చదువులు, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని గౌతమ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాలేజీల్లో విద్యార్థుల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోందని వివరించారు. విద్యార్థుల కుటుంబాలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బకాయిలపై వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గౌతమ్ రావు చెప్పారు. ఫీజులు చెల్లించలేక కొందరు విద్యార్థులు కాలేజీల్లోనే నిలిచిపోతున్నారని, అవసరమైన సర్టిఫికెట్లు అందక పైచదువులకు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఇతర రాష్ట్రాలు, విదేశాలకు వెళ్లాలనుకునే యువతకు కూడా ఆర్థిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన విద్యా పత్రాలు చేతికి అందక యువతలో నిరాశ పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ బకాయిలు విద్యార్థుల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాన్ని రాజకీయ హామీగా కాకుండా అత్యవసర బాధ్యతగా ప్రభుత్వం చూడాలని ఆయన సూచించారు. వెంటనే నిధులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలకు సమయానికి చెల్లింపులు జరిగితే విద్యార్థుల చదువు



నిరంతరంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇది అత్యవసర చర్య. విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీజేపీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమైందని గౌతమ్ రావు ప్రకటించారు. ఫీజు బకాయిల విడుదల డిమాండ్‌తో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టనున్నారని తెలిపారు. ఆగస్టు 24 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే దీక్ష రెండు రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. ఆగస్టు 24, 25 తేదీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. విద్యార్థుల సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు బీజేపీ సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిధుల విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని ఆయన అన్నారు. నిరాహార దీక్షకు పార్టీ శ్రేణులు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తక్షణ స్పందన అవసరం. కాలేజీల్లో సర్టిఫికెట్లు నిలిచిపోవడం వల్ల పైచదువులు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న యువత పరిస్థితి తనను కలచివేసిందని గౌతమ్ రావు తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో కీలకమైన దశలో ప్రభుత్వం నిధులు నిలిపివేయడం తీవ్ర అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా చదువుకుంటున్న కుటుంబాలకు ఈ బకాయిలు పెద్ద సమస్యగా మారాయని చెప్పారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. బకాయిలను దశలవారీగా కాకుండా స్పష్టమైన కాలపట్టికతో విడుదల చేసే విధానం ప్రకటించాలని సూచించారు. విద్యా రంగంపై విశ్వాసం పెంచేందుకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ నిర్ణయం తీసుకోవాలని గౌతమ్ రావు కోరారు. యువతలో నెలకొన్న ఆందోళనకు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కుటుంబాలు అప్పులు చేయాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోవాలని. రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదలయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని గౌతమ్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల్లోకి వెళ్లి విద్యార్థుల సమస్యను మరింత బలంగా తీసుకెళ్తామని ప్రకటించారు. నాంపల్లిలో జరిగే రెండు రోజుల నిరాహార దీక్షకు విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. విద్యార్థుల చదువు మధ్యలో ఆగకుండా ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ ప్రాధాన్యతలు మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కేవలం ఆర్థిక అంశం కాదని, లక్షలాది కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటే విద్యార్థుల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. లేకపోతే ఉద్యమం మరింత ఉధృతమవుతుందని గౌతమ్ రావు హెచ్చరించారు. విద్యార్థుల సమస్యపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. భవిష్యత్తు విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని ఆయన స్పష్టం చేశారు.

## శిశువు మృతి పై సమగ్ర విచారణ జరపాలి

- చర్యలు తీసుకోకపోతే ఊరుకోం
- మాజీ ఎమ్మెల్సీ కవిత

**విశాలభారతి, కామారెడ్డి;** కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో నవజాత శిశువు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. శిశువు మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రసవం కోసం ఆస్పత్రిలో చేరిన ఎక్కపల్లి తండాకు చెందిన గర్భిణికి సకాలంలో డెలివరీ చేయకపోవడం వల్లే శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు.

**పునరావృతం కాకుండా చూడాలి**

శిశువు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. ఇది ఒక్క నేరం కాదు మనందరికీ ఒక హెచ్చరిక ఇదిలా ఉండగా, ఆస్పత్రిలో జరిగిన ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ బిడ్డ మృతికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరినట్లు సమాచారం. శిశువు మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేసి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.



# రైస్ మిల్స్‌లో ఏం జరగుతోంది?

**మొదటిపేజీ తరువాయి**

ధాన్యం సేకరించిన నేపథ్యంలో ఒక్క క్వింటాల్ కూడా లెక్క తప్పకుండా చూడాల్సిన అవసరం ఏర్పడింది. మిల్లుల వద్ద ఉన్న స్టాక్, మిల్లింగ్ వివరాలు, ప్రభుత్వానికి ఇచ్చిన బియ్యం పరిమాణం, మిగిలిన నిల్వలను అధికారులు సరిపోల్చనున్నారు. తేడాలు బయటపడితే బాధ్యులపై కేసులు పెట్టే అవకాశాలు ఉన్నాయి. దీంతో అక్రమాలకు పాల్పడే మిల్లర్లలో ఇప్పుడు ఆందోళన మొదలైంది. ప్రభుత్వ ఆస్తుల విషయంలో కఠిన వైఖరి స్పష్టమైంది. ప్రతి దశలో లెక్కలు పక్కాగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. మిల్లర్ల తనిఖీల కోసం రంగంలోకి దిగుతున్న 28 మంది సిబ్బంది సాధారణ తనిఖీ బృందాలు కాదు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక పోలీస్ విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉన్నవారిని ఎంపిక చేశారు. ఆకస్మిక ఆపరేషన్లు, వేగంగా స్పందించడం, అనుమానాస్పద ప్రదేశాలను తనిఖీ చేయడం వంటి నైపుణ్యాలు వీరికి ఉన్నాయి. పౌరసరఫరాల శాఖలోని పనితీరు మాత్రం కొత్త కావడంతో



తెలంగాణ పోలీస్ అకాడమీలో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నిత్యావసర సరుకుల చట్టం, పౌరసరఫరాల నిబంధనలు, తనిఖీ విధానాలు, కేసుల నమోదు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇక నుంచి వీరు ప్రత్యేక టాస్క్ టీమ్‌లుగా పనిచేస్తారు. ముందస్తు సమాచారం లేకుండానే మిల్లులను తనిఖీ చేసే అవకాశం ఉంటుంది. రికార్డుల్లో ఉన్న ధాన్యం, గోదాముల్లో కనిపించే ధాన్యం మధ్య తేడా ఉందా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తారు. అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే అక్కడికక్కడే వివరాలు సేకరించనున్నారు. దీంతో మిల్లర్లకు సాధారణ తనిఖీ కంటే ఈ ఆపరేషన్ గట్టి హెచ్చరికగా మారింది. వారి కదలికలపై నిఘా ఉంటుంది కూడా. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్లపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది. తనిఖీల్లో అక్రమాలు బయటపడితే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. గతంలో నోటీసులు, గడువులు, వివరణలతో వ్యవహరించిన చోట ఇప్పుడు చర్యలు వేగంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం నిల్వలు సరిగ్గా ఉన్నాయా, లెక్కలు సరిపోతున్నాయా, మిల్లింగ్ నిజంగా జరిగిందా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. డిఫాల్ట్ అయిన మిల్లులను గుర్తించి ముందుగా తనిఖీలు చేపట్టే అవకాశం ఉంది. అవసరమైతే రికవరీ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. కోట్ల రూపాయల విలువైన ధాన్యం ప్రజల డబ్బుతో కొనుగోలు చేసినదే కాబట్టి దాని విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోంది. చర్యలతో అక్రమాలకు పాల్పడే వారికి ఖర్చు మారనుంది. చట్టం ముందు ఎవరైనా సమానమే అన్న సందేశాన్ని శాఖ బలంగా పంపుతోంది. రైతుల ప్రయోజనం, ప్రభుత్వ నిల్వల భద్రత, ప్రజాధన పరిరక్షణ ఈ ఆపరేషన్‌లో కీలకాంశాలుగా మారాయి. మొత్తంగా చూస్తే తెలంగాణలో రైస్ మిల్లర్లపై ప్రభుత్వం చేపట్టిన కమాండో ఆపరేషన్ సాధారణ తనిఖీల కంటే భిన్నమైన చర్యగా నిలుస్తోంది. ప్రత్యేక పోలీస్ బలగాల అనుభవం ఉన్న సిబ్బందిని పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు జోడించడం వెనుక ప్రభుత్వ ధాన్యం రక్షణపై ఉన్న ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. భారీగా ధాన్యం కొనుగోలు చేసిన సమయంలో మిల్లులపై పర్యవేక్షణ పెంచడం అవసరమైంది. ప్రభుత్వానికి బియ్యం అప్పగించకుండా కాలయాపన చేసే వారిపై ఒత్తిడి పెరగనుంది. అక్రమ నిల్వలు, మార్కెట్‌కు మళ్లిన ధాన్యం, నకిలీ రికార్డులపై దృష్టి ఉంటుంది.

# బ్లాక్‌మెయిలింగ్ బంద్ చేయాల్సిందే!

- అధికారులను బెదిరించి వసూళ్లకు పాల్పడితే చట్టం ముందు నిలబెట్టాలి
- వార్డెన్లు, సిబ్బందిని భయపెట్టే దందాలకు ఇక చెక్ పెట్టాలి:
- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్



**మహబూబాబాద్:**

అధికారులు, హాస్టల్ వార్డెన్లు, ప్రభుత్వ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, ఒత్తిళ్లు, అక్రమ వసూళ్లకు పాల్పడే చర్యలకు ఇకనైనా పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అధికారులను భయపెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయాలనుకునే వారికి చట్టమే సమాధానం కావాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పేరును అడ్డుపెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులను లక్ష్యంగా చేసుకోవడం, వారిపై అనవసర ఒత్తిళ్లు తీసుకురావడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బానోత్ దేవేందర్ తెలిపారు. ప్రజల కోసం పోరాటం చేయాలంటే ప్రజల మధ్యకు రావాలి.. అధికారులను భయపెట్టి వసూళ్లు చేయడం పోరాటం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

**వసూళ్ల దందాకు చట్టమే అడ్డుకట్ట**

అధికారులు, వార్డెన్లు, సిబ్బంది ఎవరూ బెదిరింపులకు భయపడి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా బలవంతంగా డబ్బులు డిమాండ్ చేసినా, బెదిరించినా, ఒత్తిడి తెచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బెదిరింపులతో వసూలు చేసిన ప్రతి రూపాయిపై ప్రశ్నించే పరిస్థితి రావాలి.. అక్రమ వసూళ్లకు పాల్పడే ప్రతి ఒక్కరూ చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందే అని బానోత్ దేవేందర్ హెచ్చరించారు.

**అధికారులపై ఒత్తిళ్లు తెస్తే సహించేది లేదు**

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సంక్షేమ హాస్టళ్లలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న వార్డెన్లు స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి ఉండాలని ఆయన అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వారిని వేధించడం, బెదిరించడం, డబ్బులు అడగడం వంటి చర్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇలాంటి వ్యవహారాలపై బాధితులు మౌనం వహిస్తే బెదిరింపులకు పాల్పడే వారికి మరింత ధైర్యం వస్తుందని, అందుకే భయపడకుండా ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిర్యాదులు అందిన వెంటనే సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మహబూబాబాద్‌లో వసూళ్ల దందాలకు చోటు లేదు**

మహబూబాబాద్ జిల్లాలో అధికారులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, అక్రమ వసూళ్లకు పాల్పడే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని బానోత్ దేవేందర్ స్పష్టం చేశారు. అధికారులను భయపెట్టి జేబులు నింపుకోవాలనుకునే వారు ఎంతటి వారైనా చట్టపరమైన పరిధిలోకి రావాల్సిందే అని ఆయన తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పోరాడే వారికి ఎప్పుడూ మద్దతు ఉంటుందని, అయితే ప్రజా సమస్యలను అడ్డుపెట్టుకుని బెదిరింపులు, వసూళ్లకు పాల్పడే చర్యలను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. "బెదిరింపులకు భయపడి డబ్బులు ఇవ్వొద్దు.. అక్రమ వసూళ్లకు పాల్పడేవారిపై వెంటనే ఫిర్యాదు చేయండి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి చట్టమే గట్టి సమాధానం చెబుతుంది" అని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ హెచ్చరించారు.

## పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఏలూరి



**మోతె, ఆగస్టు 23 విశాల భారతి;** మండల పరిధిలోని సర్వారాం గ్రామానికి చెందినమేడి పల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యం తొ మృతి చెందగా ఆదివారం బి ఆర్ యస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఏలూరి పార్వతమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 5 వేల రూపాయలు ఇరవై ఐదు కిలోల బియ్యం అందించిన అయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి అండగా నిలువ్వాల్సిన సామాజిక భాద్యత గా ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని సూచించారు ప్రజల కష్ట సుఖలలో మా సేవలు ఎల్లప్పుడు ఉంటాయని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మూడు నగేష్,మాల్సుర్,మల్లయ్య, లింగమల్లు, యలమంచి, శ్రీను,సోమలింగం,రామయ్య,రమేష్,మధు,వంశీ తదితరులు పాల్గొన్నారు

## వర్షా లు కురవాలని పూజలు

**రోకలిబండకు కప్పను కట్టి ఊరేగిస్తున్న మహిళలు**



**మునుగోడు విశాల భారతి ;** వాన దేవుడా కరుణించి వర్షాలు కురిపించాలని కోరుతూ ఆదివారం జక్కల వారి గూడెంలో గ్రామ మహిళలు రోకలిబండకు కప్పను కట్టి ఇంటింటికి తిరుగుతూ దీనిపై నీళ్లు పోస్తూ జలాభిషేకం చేశారు. అనంతరం ఒక బండపై వరదపాయసం వండారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కల రేవతి మహేష్ మాజీ సర్పంచ్ జక్కల శ్రీను ఉప సర్పంచ్ జక్కల పార్వతమ్మ ముత్యాలు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం పర్యటన అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి.. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు**



**నిజామాబాద్;** జిల్లా విశాల భారతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆరోపించారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు...సీఎం పర్యటనను అడ్డుకోవడం అంటే ముమ్మాటికి తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు.ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందో అని భయపడి బీజేపీ పన్నిన రాజకీయ కుట్రగా దీనిని అభివర్ణించారు. 2047 రైజింగ్ తెలంగాణ దిశగా బృహత్తరమైన ఆలోచనతో తెలంగాణ ముందుకు వెళ్తుంటే ఓర్వలేక బీజేపీ అడ్డుకుంటుందని విమర్శించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బొబ్బిళ్ళ మురళికి అవార్డు

**చౌటుప్పల్,విశాల భారతి:** శ్రీ మహాశాస్త్ర సేవా సంఘం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తేదీ 22 ఆగస్టు 2026న హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఘనంగా గురు పురస్కార అవార్డు మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శబరిమలైలో కొలువై ఉన్న సాక్షాత్ అయ్యప్ప స్వామి వంశస్థులు, పందల రాజ వంశానికి చెందిన శ్రీ తిరునాల్ సురేష్ వర్మ చేతుల మీదుగా చౌటుప్పల్ శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి కి ఉత్తమ గురు పురస్కార అవార్డు ప్రదానం చేయడం జరిగింది. శ్రీ మహాశాస్త్ర సేవా సంఘం వ్యవస్థాపకులు సూదగాని రాజు గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ మహోత్సవంలో డాక్టర్ బాలరాజు గురుస్వామి,ప్రదీప్ తంత్రి గురుస్వామి, తంగవేలు సంతోష్ గురుస్వామి,భరణి వెంకటేష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 118 మంది గురుస్వాములకు గురు పురస్కారాలు మరియు అన్నపూర్ణ అవార్డులను అందజేశారు. ఈ పురస్కారం అయ్యప్ప స్వామి సేవకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి తెలిపారు.




## డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు ‘సంఘటన్ సృజన్ అభియాన్’

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ సూచనల మేరకు ‘సంఘటన్ సృజన్ అభియాన్’ (ఎస్ఎస్ఏ) కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామంలోని మనస్వి గార్డెన్స్‌లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి. మోహన్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజలకు చేరువైన బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు.



డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని పి.వి. మోహన్ తెలిపారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించడంతో పాటు అందరినీ కలుపుకుని పనిచేసే నాయకత్వాన్ని పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను, పార్టీ అభివృద్ధికి సంబంధించిన సూచనలను తెలియజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పంతంగి శివారులో వ్యక్తి హత్య దర్యాప్తు వేగవంతం

**చౌటుప్పల్,విశాల భారతి:**

మండలం, పంతంగి గ్రామ శివారులోని చనగలగుట్ట వద్ద అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి హత్యకు గురైన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.

**మృతుని వివరాలు:**

పేరు రాపోలు దానయ్య, తండ్రి లేట్ వెంకయ్య, వయస్సు 36 సం॥లు, కులం వడ్డెర, వృత్తి వ్యవసాయం, నివాసం అంకిరెడ్డిగూడెం గ్రామం. విషయం తెలియగానే చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్ వెంటనే సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సాంకేతిక ఆధారాల సేకరణ నిమిత్తం క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ ను రప్పించడం జరిగింది. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించడంతో పాటు, అనుమానితులను విచారిస్తున్నారు. ఈ ఘటనపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, హత్యకు దారితీసిన కారణాలు, నిందితుల వివరాలపై అన్ని కోణాల్లో లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించడం జరుగుతుందని అయన ఒక ప్రకటనలో తెలిపారు.

## చిల్లాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మేకల రమేష్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- మేకల రమేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు

**సంస్థాన్ నారాయణపురం,విశాల భారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన సమావేశంలో అందరి ఏకాభిప్రాయంతో గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా మేకల రమేష్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



**నూతన కార్యవర్గం వివరాలు:**

అధ్యక్షులుగా మేకల రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కరంటోతు బిక్కు, దుబ్బాక అనిల్, కోశాధికారి లింగంపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా లింగంపల్లి రాజు, మెరుగు యాదగిరి, సభ్యులుగా షేక్ రహీం, మేకల కాశయ్య, లింగంపల్లి వెంకన్న, మెరుగు పురుషోత్తం, మెరుగు జంగయ్య, లింగంపల్లి యాదయ్య, మేకల లక్ష్మయ్య, మెరుగు లింగస్వామి లను ఎన్నుకున్నారు.

**నూతన అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...**

"నన్ను ఏకగ్రీవంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. గ్రామంలోని ప్రతి కార్యకర్తను కలుపుకుని, సీనియర్ నాయకుల సూచనలతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేలా పని చేస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి రాజు, మెరుగు పెద్ద జంగయ్య, దుబ్బాక నరసింహ, 7వ వార్డు సభ్యుడు లింగంపల్లి రమేష్, మెరుగు నాగేంద్రబాబు, మేకల యాదగిరి, మెరుగు సత్యనారాయణ, దోటి జంగయ్య, దోటి రాజు, కరంటోతు దేవోజి, మేకల శివకృష్ణ, లింగంపల్లి గణేష్, మేకల బన్నీ, మేకల ప్రశాంత్, లింగంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## సెంటెన్స్ స్కూల్‌లో వైభవంగా 'కపుల్స్ డే' వేడుకలు



**మునగాల (విశాల భారతి):** తాడువాయి గ్రామంలోని సెంటెన్స్ స్కూల్‌లో కపుల్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రోషిని డిషోజా మాట్లాడుతూ.. దంపతులు ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు లోనుకాకుండా ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన, వినోదాత్మకమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన జంటలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ, సిస్టర్ రోజీ, సిస్టర్ మానస, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు,మతోన్మాదం పై యువత ఉద్యమించాలి

**నల్లు సుధాకర్ రెడ్డి ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు.**




**(విశాల భారతి)** మాదకద్రవ్యాలు,మతోన్మాదానికి వ్యతిరేంగా యువత సమరశీల ఉద్యమాలు చేయాలని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు కొరవి మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య మండల 9వ మహాసభల సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్ పతాకావిష్కరణ చేయగా,బొడ్డు ఉదయ్ అధ్యక్షతన జరిగిన సభలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని యువతలో ప్రశ్నించే తత్వాన్ని చంపడం కోసం కుల మత వర్గ వైశ్యామ్యాలను రెచ్చగొడుతూ, బోగస "దేశభక్తి ముసుగులో, భక్తి, మూఢనమ్మకాలు, మాదకద్రవ్యాల వైపు యువతను నెట్టే విధంగా గత 12 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ఈ నేపథ్యంలో యువత ఉపాధి అవకాశాల కోసం, నిజమైన దేశభక్తిని ప్రకటిస్తూనే, ప్రగతిశీల భావాల వైపు సమీకరించే విధంగా ఏఐవైఎఫ్ పనిచేయాలని కోరారు. నూతన మండల కమిటీ అధ్యక్షుడు సంగెం జెన్ని, ప్రధాన కార్యదర్శి బొల్లు సాయి, ఆఫీస్ బేరర్స్‌గా బొడ్డు ఉదయ్, కావటి గణేష్, బుర్ర ఉదయ్, బొల్లం అనిల్, దండ్రు వేణు, రేపాకుల ప్రశాంత్, దైద బాలులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు తురక రమేష్, కామెళ్ళ చరణ్, జక్కుల గణేష్,రాజేష్, అరుణ్ కుమార్, సంజయ్ సుమంత్, నందు, జెస్సు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను, నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల విశాల భారతి ;** మండల కేంద్రంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొని చిన్నారులను, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపాన ఎంఎల్ఏ యశస్విని రెడ్డి. ముందుగా తిరుమల గార్డెన్స్‌లో కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్నె కుమార్-విమల దంపతుల కుమార్తె, కుమారుడి సారీ, దోతీ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం అక్షర గార్డెన్స్‌లో కొడకండ్ల గ్రామ వార్డు సభ్యుడు కోట రాజు మేనకోడలి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో దేవరుప్పుల, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్, ధారావత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు తోటకూరి పాండు కృష్ణ, నెమరుగొమ్ముల వెంకట్రావు, నరేంద్ర పవార్‌తో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చింతలగడ్డ తండాలో కాంగ్రెస్ జోష్ గ్రామ కమిటీ ఏకగ్రీవం



**మరిపెడ విశాల భారతి:** చింతలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ ఆదేశాల మేరకు చింతలగడ్డ తండా సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అంగోత్ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా అంగోత్ బిక్కు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీ పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ సమస్యల పరిష్కారానికి ముందుండాలని సూచించారు.

## వైభవంగా 'ముత్యాలమ్మ' బోనాల జాతర



**కోదాడ, (విశాల భారతి:** గుడిబండ గ్రామంలో ఆషాఢ మాస ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలలపై బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల నృత్యాలు, రాజన్న డోలు వాయిద్యాల చప్పుళ్లతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు జానకిరెడ్డి, మాజీ ఎంపీపీ కవితా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.


## పెద్దమడూరులో పంచాయతీ సభ్యులకు ముస్లిం సోదరుల సత్కారం




**దేవరుప్పుల విశాల భారతి ;** మండలం పెద్దమడూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ చంద్రగిరి సంపత్ మరియు వార్డు సభ్యులను ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "హిందూ-ముస్లిం భాయీ భాయీ" అన్న స్ఫూర్తితో గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంగా ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్, వార్డు సభ్యులు సమన్వయంతో పనిచేస్తు ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొడిశాల వరలక్ష్మి, మామిండ్ల యాదగిరి, కర్ర మల్లేష్, జోగు శ్రీశైలం, గనుపాక ప్రశాంతి, రాణా జ్యోతి, ముస్లిం సోదరులు, మహమ్మద్ ఖాజా అలీ, యూసఫ్ అలీ, కైసర్ అలీ, మజీద్, యాకూబలి, ఇక్బాల్, రషీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో అద్దాలు పగులగొట్టి రూ.10 వేల బ్యాటరీ చోరీ

**అర్ధరాత్రి దర్జాగా వచ్చి దొంగతనం.. సీసీ కెమెరాల్లో దృశ్యాలు**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** నార్సింగి అర్ధరాత్రి సమయంలో ఓ దుండగుడు దర్జాగా వచ్చి ఆటో అద్దాలు పగులగొట్టి అందులో ఉన్న కొత్త బ్యాటరీని అపహరించుకెళ్లిన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గిరికబాయి కాలనీలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. స్థానికంగా నివాసముండే జనార్ధన్‌రెడ్డి సోదరుడు తన ఆటోను ఇంటి పక్కన పార్కింగ్ చేసి నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని ఓ యువకుడు ఆటో వద్దకు వచ్చి అద్దాలను ధ్వంసం చేసి, అందులో ఉన్న సుమారు రూ.10 వేల విలువైన కొత్త బ్యాటరీని అపహరించుకెళ్లాడు. దొంగ ఆటో అద్దాలను పగులగొట్టి బ్యాటరీని చోరీ చేస్తున్న దృశ్యాలు అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. కాలనీలో రాత్రివేళల్లో భద్రత పెంచాలని, చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఘటనపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

## పుట్టపాక శేషగిరిరావుకు ఘన నివాళులు

**పుట్టపాక శేషగిరిరావు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** యాచారం మండలం పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పుట్టపాక శేషగిరిరావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. శేషగిరిరావు మరణ వార్త తెలుసుకున్న రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం లక్ష్మి పతి గౌడ్ మాట్లాడుతూ శేషగిరి రావు ఆ రోజులలో పంచ కట్టడంలో,క్రమశిక్షణగా నడిచే నాయకుడిగా, గ్రామంలో పలువురు వ్యక్తులతో కలిసి చర్చించి ఏ సమస్య వచ్చిన తనదైన శైలిలో పరిష్కరించే విధంగా, మాటలో ఒక పట్టున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. నంది వనపర్తి గ్రామానికి సర్పంచిగా కూడా సేవలందించారు. వ్యవసాయ రంగంలో కూడా అనుభవం ఉన్న వ్యక్తిగా వ్యవసాయ దారులకు, పలు సూచనలు ఇచ్చారు. శేషగిరిరావు గ్రామ సర్పంచ్ గా ఉన్న రోజులలో కొంత మేరకు భూములు కూడా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిగా ముద్ర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకం కృష్ణ, సీనియర్లు బ్రహ్మచారి, సీనియర్ అడ్వకేట్ యాదయ్య గౌడ్, జయేందర్ రెడ్డి, పాండరి, మోహన్ రెడ్డి, రవీంద్రాచారి, ప్రవీణ్ , కొండూరి శ్రీకంఠం, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శంషాబాద్ వద్ద కంటైనర్ బోల్తా..
## హైదరాబాద్–బెంగళూరు హైవేపై భారీ ట్రాఫిక్ జామ్




**రాజేంద్రనగర్, విశాల భారతి :** శంషాబాద్ మండలం పాలమాకుల వద్ద హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై ఆదివారం కంటైనర్ బోల్తా పడింది. కంటైనర్ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు మూడు గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. వాహనాలు కదలకపోవడంతో చిన్నపిల్లలు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పనులపై వెళ్లే వారు సైతం గంటల తరబడి వాహనాల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ట్రాఫిక్ జామ్‌లో బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా చిక్కుకున్నారు. ఆమె వాహనం కూడా చాలాసేపు ట్రాఫిక్‌లోనే నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. క్రేన్ సాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన కంటైనర్‌ను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ప్రయత్నించారు. హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను పూర్తిస్థాయిలో క్లియర్ చేయడానికి సిబ్బంది శ్రమించారు. కంటైనర్‌ను తొలగించిన అనంతరం వాహనాల రాకపోకలు సాధారణ స్థితికి తీసుకురావడానికి చర్యలు కొనసాగించారు. ప్రమాదం జరిగిన సమయంలో సమీపంలో ఉన్న వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

## ఛలో హైదరాబాద్‌కు భారీగా తరలిన సిపిఎస్ ఉద్యోగులు

**పాల్వంచ విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సాధారణ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఏకైక డిమాండ్ తో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు భద్రాద్రి జిల్లా పాల్వంచ నుండి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులు టి ఎస్ సి పి ఎస్ ఈ యూ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా రెండు బస్సులలో చలో హైదరాబాద్ కి బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 2.6 లక్షల మంది ఉద్యోగులు సిపిఎస్ విధానం లో ఉన్నారని..వారు 25,30 సంవత్సరాలు ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసిన రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 2023 సాధారణ ఎన్నికల్లో దేశంలోని మిగతా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లాగా తెలంగాణ రాష్ట్రంలో కూడా మా ప్రభుత్వము ఏర్పడితే సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని మాట ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలైనా ఇప్పటివరకు దానిమీద దృష్టిపెట్టకపోవడంతో హ్యాపీ సి పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్నారురని మాట ఇచ్చినట్టు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ను అందరు పునరుద్ధరించాలని ఏకైక డిమాండ్ తో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 11 న భద్రాచలంలో జన జాగరణ యాత్రను బస్సు యాత్రను మొదలుపెట్టి 33 జిల్లాల గుండా 42 రోజులు సుమారు 100 మంది ఎమ్మెల్యేలను, మంత్రులను కలుస్తూ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సి పి ఎస్ ను రద్దు చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. జన జాగరణ యాత్ర ముగింపు సందర్భంగా నేడు హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో లక్ష మంది సి పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులతో సహా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఏఐసీసీ కార్యదర్శి రాహుల్ గాంధీ గారు కూడా మా ప్రభుత్వం ఏర్పడితే ఉద్యోగులకు పాత పెన్షన్ ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలందరూ.. గౌరవనీయ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ చలో హైదరాబాద్ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా నుండి బస్సులలో కార్లలో వేలాది సి పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బయలుదేరి వెళుతున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ సి పి ఎస్ ఈ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాష్ట్ర ఐటీ సెల్ కార్యదర్శి గోరంట్ల సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ జిల్లా కమిటీ మరియు మండల కమిటీ మెంబర్లు శ్రీనివాస్ ,రాంబాబు,బిక్షం,మురళి.సిపిఎస్ మహిళా ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# మంత్రి కుర్చీ కోసం పరుగులు..
# డోర్నకల్ అభివృద్ధికి మాత్రం బ్రేకులు!

- ఫొటోల రాజకీయమేనా? అభివృద్ధి ఎక్కడ రామచంద్రనాయక్?
- మంత్రి పదవిపై మోజు.. నియోజకవర్గ అభివృద్ధిపై నిర్లక్ష్యం!
- మంత్రి పదవే లక్ష్యమా.. ప్రజల సమస్యలు ఎందుకు పట్టవు?
- కుర్చీ కోసం హైకమాండ్ చుట్టూ ప్రదక్షిణలు..
- ప్రజా సమస్యలకు మాత్రం దిక్కేది?
- అభివృద్ధి కోసం నిధులు తెచ్చింది సున్నా: ఎడ్ల మల్లయ్య
- చిన్నగూడూరుకు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి
- మూడేళ్లుగా ధ్వంసమైన ఆనకట్ట
- సాగునీటి కోసం రైతున్నల అవస్థలు
- ప్రభుత్వ భవనాల మంజూరులోనూ నిర్లక్ష్యమేనని ఆరోపణ
- ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్

### ఇతర మండలాలకు కార్యాలయాలు.. చిన్నగూడూరుకు మొండిచేయి

చిన్నగూడూరు తర్వాత ఏర్పడిన ఇనుగుర్తి, సీరోలు మండలాలకు తహసీల్దార్ కార్యాలయాలు మంజూరయ్యాయని, అయితే ముందుగా ఏర్పడిన చిన్నగూడూరుకు మాత్రం ఎందుకు మొండిచేయి చూపుతున్నారని మల్లయ్య నిలదీశారు. మహాకవి దాశరథి సోదరులు జన్మించిన ఈ ప్రాంతానికి శాశ్వత ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. మండలాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే కనీసం ఒక్క ప్రభుత్వ భవనాన్ని కూడా సాధించలేకపోవడం ఆయన చిత్తశుద్ధిని ప్రశ్నించేలా ఉందన్నారు.

**చిన్నగూడూర్ విశాల భారతి:**

డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌కు మంత్రి పదవిపై ఉన్న సోయి నియోజకవర్గ అభివృద్ధిపై లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు ఎడ్ల మల్లయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదవి కోసం హైకమాండ్ చుట్టూ తిరుగుతూ ఫొటోలు దిగడంపై ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై కనిపించడం లేదని విమర్శించారు. శనివారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో ఆయన మాట్లాడారు. మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లి ఒక ఫొటో, హైదరాబాద్‌కు వెళ్లి మరో ఫొటో, ముఖ్యమంత్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి వెళ్లి ఇంకో ఫొటో దిగడం తప్ప నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చిన దాఖలాలు లేవని మల్లయ్య ఆరోపించారు. పదవి కోసం చూపుతున్న శ్రద్ధలో కొంతైనా అభివృద్ధిపై పెట్టి ఉంటే డోర్నకల్ నియోజకవర్గం రూపురేఖలు మారేవని అన్నారు.




**2 వేలకుపైగా మెజారిటీ ఇచ్చారు.. చేసిందేమిటి?**

చిన్నగూడూరు మాజీ ఎమ్మెల్యే సొంత మండలమని, అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు రామచంద్రనాయక్‌కు 2 వేలకుపైగా మెజారిటీ ఇచ్చారని మల్లయ్య అన్నారు. ఎన్నికల సమయంలో చిన్నగూడూరు మండలాన్ని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఒక్క ప్రభుత్వ భవనమైనా మంజూరు చేయించలేకపోయారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు, పెట్టుకున్న ఆశలకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మాటల్లో అభివృద్ధి.. చేతల్లో మాత్రం శూన్యమని దుయ్యబట్టారు.

**మూడేళ్లుగా ఆనకట్ట ధ్వంసం**

చిన్నగూడూరు మండలంలోని ఆకేరువాగు ఆనకట్ట తెగిపోయి మూడేళ్లు అవుతున్నా సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కనీస చొరవ కూడా చూపడం లేదని మల్లయ్య ఆరోపించారు. ఆనకట్ట దెబ్బతినడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చిన్నగూడూరులో చెక్‌డ్యామ్ నిర్మిస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. చెక్‌డ్యామ్ పరిస్థితి దయనీయంగా ఉన్నా పట్టించుకోకపోవడం రైతుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

**తుమ్మిడిచెరువు కట్ట దెబ్బతింది..**
**రైతులకు సాగునీటి కరువు.**

చిన్నగూడూరు మండలానికి కీలక నీటి వనరుగా ఉన్న తుమ్మిడిచెరువు కట్ట దెబ్బతిన్నా పట్టించుకునే నాథుడే లేడని మల్లయ్య విమర్శించారు. పెద్ద చెరువులో చుక్క నీరు లేక రైతులు సాగు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆకేరువాగు ఆనకట్ట, చెక్‌డ్యామ్, తుమ్మిడిచెరువు కట్ట వంటి సాగునీటి వనరులు దెబ్బతిన్నా ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించకపోవడం దారుణమన్నారు. రైతులకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు అన్యాయం**

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా అర్హులైన పేదలకు ఇళ్లు అందడం లేదని మల్లయ్య ఆరోపించారు. ట్రాక్టర్ ఉందనే కారణంతో, కుటుంబంలో ఉద్యోగం ఉందనే కారణంతో పేదలను ఇళ్ల పథకానికి దూరం చేయడం సరికాదన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**ఫొటోలు కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కావాలి**

ప్రజా సంఘాలు, కార్మిక, కర్షక సంఘాలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా నాయకులతో ఫొటోలు దిగడానికే పరిమితమవుతున్నారని మల్లయ్య ఆరోపించారు. కొంతమంది నాయకులు చెప్పే మాటలు విని అధికారులను దూషించడం కాకుండా వాస్తవ పరిస్థితులను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి పనులు, చెక్‌డ్యామ్‌లు, ఆనకట్టలు, ప్రభుత్వ భవనాలు, పేదల ఇళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**"డోర్నకల్ నియోజకవర్గం రాముడు లేని అయోధ్యలా మారింది"**

నియోజకవర్గంలో సమస్యలు కొండలా పేరుకుపోతున్నా ఎమ్మెల్యే మాత్రం మంత్రి పదవి కోసం ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారని మల్లయ్య ఎద్దేవా చేశారు. పదవి కోసం చూపుతున్న శ్రద్ధను ప్రజల కోసం చూపాలని హితవు పలికారు. అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడంతో డోర్నకల్ నియోజకవర్గం "రాముడు లేని అయోధ్యలా మారింది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పదవుల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినియోగించాలని, చిన్నగూడూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని ఎడ్ల మల్లయ్య డిమాండ్ చేశారు.

## పేదల సొంతింటి కల సాకారం చేయడమే
# కాంగ్రెస్ లక్ష్యం



**మొయినాబాద్ ఆగస్టు 23(విశాలభారతి):** పేదల సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ అన్నారు. ఆదివారం మొయినాబాద్ మండలం ఎల్కగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్‌భరత్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మాజీ మండల అధ్యక్షుడు మానయ్య, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బిక్షపతి, INTUC ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్‌గౌడ్, మినాజుద్దీన్, విజయ్‌కుమార్, షమీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షం జలమయమైన రహదారి

- అధికారుల నిర్లక్ష్యంతో కల్వర్టులు కబ్జా, అక్రమ నిర్మాణాలు
- భారీగా నిలిచిన వర్షపు నీరు
- వర్షం పడితే ఇదే పరిస్థితి పునరుత్తమవుతుందని స్థానిక ప్రజలు ఆరోపణ




**మొయినాబాద్ ఆగస్టు 23 (విశాలభారతి):** మొయినాబాద్ మండల మున్సిపాలిటీ పరిధిలోని కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మొయినాబాద్ మున్సిపాలిటీలోని హిమాయత్ నగర్ చౌరస్తా ఉడిపి హోటల్ ముందు వరద నీరు భారీగా రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నెమ్మదించి కొంతసేపు స్తంభించిన పరిస్థితి నెలకొంది. హిమాయత్ నగర్ రెవెన్యూలోని వర్షపు నీటి కల్వర్టులు, కాలువలు పూర్తిగా ఆక్రమణలకు గురికావడం, అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ కట్టడాల కారణంగానే వర్షపు నీరు సక్రమంగా వెళ్ళలేక రోడ్లపై నిలిచిపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీలు, కాలువలను శుభ్రపరచడంతో పాటు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించారని ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షం పడితే ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నప్పకీ సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి కాలువల ఆక్రమణలను తొలగించి. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పెద్దతండలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు

- బంజారా సంప్రదాయానికి ప్రతీకగా తొమ్మిది రోజుల తీజ్ వేడుకలు
- గంగమ్మ ఒడిలోకి తీజ్ మొలకలు.. ఘనంగా నిమజ్జనం
- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు



**కురవి విశాల భారతి:**

బంజారాల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ సంబరాలు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో అంబరాన్నంటాయి. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో కొనసాగిన తీజ్ వేడుకలకు ముగింపుగా తీజ్ మొలకలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని బంజారా సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. బంజారా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పెద్ద తండా పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను ప్రతిబింబించే తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ అపురూపమైన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. తీజ్ పండుగ తొమ్మిది రోజులపాటు వివిధ ఆచారాలు, పూజలు, సంప్రదాయ కార్యక్రమాలతో కొనసాగుతుందని, తొమ్మిదో రోజు తీజ్ మొలకలను నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ముఖ్యంగా పెళ్లికాని బంజారా యువతులు తీజ్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకతగా పేర్కొన్నారు.

**బోరడి ఝుప్కెరో.. తీజ్‌లో ప్రత్యేక ఘట్టం.**

తీజ్ పండుగలో బోరడి ఝుప్కెరో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. బోరడి అంటే రేగు ముళ్లు, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థమని వివరించారు. బుట్టల్లో గోధుమలను పెంచి, వాటితో ప్రత్యేక సంప్రదాయ పద్ధతిలో బోరడి ఝుప్కెరో కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. బంజారా సంస్కృతిలోని వైవిధ్యాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పే సంప్రదాయంగా ఇది నిలుస్తుందన్నారు.

**ధమోళి చుర్మో.. భక్తిశ్రద్ధలతో సమర్పణ.**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగలో ధమోళి చుర్మో కార్యక్రమాన్ని కూడా ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు. బియ్యం పిండితో రొట్టెలు తయారు చేసి, వాటికి బెల్లాన్ని కలిపి ముద్దగా చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పించడం ఈ సంప్రదాయంలో భాగమన్నారు. బంజారా మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తరతరాలుగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

**గాన్ గోర్ పూజ.. కొంత దుఃఖం.. మరింత ఆనందం.**

గుగులోత్ స్రవంతి మాట్లాడుతూ తొమ్మిదో రోజు నిర్వహించే గాన్ గోర్ పూజ తీజ్ వేడుకల్లో మరో ప్రధాన ఘట్టమని తెలిపారు. బంజారాల ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో తయారు చేసి పూజలు నిర్వహిస్తారని, అనంతరం డోక్ర-డోక్రి ప్రతిరూపాలకు వివాహం జరిపిస్తారని వివరించారు. పెళ్లికాని ఆడపిల్లలు తమను డోక్రిలుగా భావించుకుంటూ ఈ సంప్రదాయంలో పాల్గొంటారని, వివాహం అనంతరం తమ వంటింటిని, కుటుంబాన్ని వదిలి వెళ్లాల్సి వస్తుందనే భావనతో దుఃఖిస్తూ కన్నీరు పెట్టుకోవడం ఈ ఆచారంలో ప్రత్యేకతగా ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో వారి సోదరులు ఓదార్చడం, బావ వరుస వారు ఆటపట్టించడం వంటి ఘట్టాలతో వేడుకలో ఒకవైపు భావోద్వేగం, మరోవైపు ఆనందం వెల్లివిరుస్తుందని చెప్పారు.

**సంప్రదాయబద్ధంగా తీజ్ నిమజ్జనం.**

తొమ్మిదో రోజు బంజారా సంప్రదాయ పద్ధతుల్లో తీజ్ పూజలు నిర్వహించిన అనంతరం తీజ్ మొలకలను గంగమ్మ ఒడిలోకి చేర్చారు. నిమజ్జన కార్యక్రమానికి బంధుమిత్రులు, గ్రామస్తులను ఆహ్వానించి, కొత్త దుస్తులు ధరించి మేరమా భవాని, సేవాభాయకు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా తీజ్ మొలకలను నిమజ్జనం చేశారు. తీజ్ వేడుకలు ముగిసే సమయంలో మహిళలు, యువతులు సంప్రదాయ నృత్యాలు, పాటలతో సందడి చేయడంతో పెద్దతండా అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంజారా మహిళలు, యువతులు, యువకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి





# బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో తృప్తి డిమ్రి హొయలు

పాపులర్ ఫ్యాషన్ యాక్సెసరీస్ బ్రాండ్ Victoria's Secretకు యానిమల్ భామ తృప్తి డిమ్రి తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకమైన విషయం తెలిసిందే. ఈ బ్రాండ్ రీసెంట్‌గా ఇప్పుడు ఇండియాలో సరికొత్త ఐకానిక్ సెక్సీ కలెక్షన్స్‌ను లాంచ్ చేసి నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ కోసం బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో మెరిసింది తృప్తి డిమ్రి. బ్లాక్ స్టైలిష్ కాస్ట్యూమ్స్‌లో డైమండ్ జ్యువెలరీ, సాఫ్ట్ వేవ్స్, రేడియేటింగ్ బోల్డ్ అవతార్‌లో గ్లామరస్‌గా కనిపిస్తూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది.ఢిల్లీలోని ఆంబియెన్స్ మాల్స్ విక్టోరియా సీక్రెట్ వద్ద కొత్త కలెక్షన్ లాంచ్ చేశారు. సెక్సీ కలెక్షన్లు ఎప్పుడూ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే స్వయం వ్యక్తీకరణను మరింత పెంపొందించే విధంగా చేస్తాయని తృప్తి డిమ్రి చెప్పుకొచ్చింది. తృప్తి డిమ్రి ఈ ఏడాది ఓ రోమియో, మా బెహన్ సినిమాల్లో మెరిసింది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.